ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone Editorial—73042
Office: Three Lines—72126

ఉదయం

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

సంపుటి : 17 సంచిక 207 * సికింద్రాబాద్ 29-4-1977 శుక్రవారం * 6 పేజీలు 30 పైసలు

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

కాలమ్ (249 మి. మీ. వరకు) సెం.మీ. రు. 6/-
కంట్రాక్టు (250 మి. మీ. 12 నెలలు) " రు. 4/-
ప్రాస్పెక్టస్ కంపెనీ మీటింగ్స్, పబ్లిక్ నోటీసు, టెండర్ నోటీసులకు " రు. 8/-
క్లాసిఫైడ్ స్పేస్ " రు. 7/-
కాలమ్ పానల్ రు. 40/-
కంట్రాక్టు (26పానల్స్×12నెలలు) పానల్ రు. 30/-

ఐ. ఇ. ఎస్. ఎస్.-సిబ్బందికి 20%
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్.

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటుద్వారా రూ. పై	పోస్టుద్వారా రూ. పై	యాజమాన్యంద్వారా రూ. పై
నెలకు	9-20	9-80	10-40
3 నెలలకు	27-00	29-00	31-00
6 నెలలకు	55-20	57-00	61-00
సంవత్సరానికి	110-40	112-00	120-00

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" 30, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-3. ఆం. ప్ర.

ఆరోపణలకు సాక్ష్యాధారాలు చూపితే దర్యాప్తునకు సిద్ధమే

ఢిల్లీనుండి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 28

తమపై వచ్చిన అవినీతి సంబంధమైన ఆరోపణలలో ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నట్లయితే, దర్యాప్తును ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ఆయన మంత్రివర్గ సహచరులు సిద్ధంగా ఉన్నారు.

కేంద్రప్రభుత్వం తమను అంటిన ఈ ఆరోపణలపై ముఖ్యమంత్రినుండి వివరణను కోరుతూ లేఖ వ్రాసిన విషయం ఆంధ్రభూమి పాఠకులకు తెలిసినదే.

ముఖ్యమంత్రి మాత్రం ఈ ఆరోపణలలో విషయమాత్రం లేదని, అవన్నీ కల్పితాలని వాదిస్తున్నారు.

నేటి ఉదయం ఢిల్లీ నుండి తిరిగివచ్చిన శ్రీ వెంగళరావు పత్రికా విలేకరులు వేసిన పలు ప్రశ్నలకు ఎట్టికలపరపాటు లేకుండా హుషారుగా సమాధానాలిచ్చారు. "ఈ ఆరోపణలలో చాలావాటిపై పూర్వపు కేంద్ర ప్రభుత్వం నా అభిప్రాయాలను కోరింది. అప్పుడు నేను సమాధానం వ్రాశాను. అంతటితో అది ముగిసింది. అవే ఆరోపణలను మరొకమారు ఇప్పటి జనతాపార్టీ ప్రభుత్వం తిరగదోడడం ఆశ్చర్యంగా ఉంది" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

అనవసరమైన తొందరపాటు

ఆయారాష్ట్రాల మంత్రివర్గాలపై వచ్చిన నిర్ణయాలను ముందుగా ముఖ్యమంత్రులకు తెలియజేసి, వాటిపై వారి అభిప్రాయాలను తెలుసుకుని, ఆ తర్వాత పత్రికలవారికి చెప్పడం సబబని, అయితే కేంద్రంలోని జనతా ప్రభుత్వం ముందుగా తన నిర్ణయం చెప్పకుండానే సంజాయిషీ కోరడానికి నిర్ణయం గైకొని 'అనవసరంగా తొందర పడినదని' శ్రీ వెంగళరావు చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వాలు స్థిరంగా గం రాష్ట్రాలపై కక్షసాధింపు చర్యలను తీసుకోవాలన్నదే ఈ తొందరపాటుకు కారణమని ముఖ్యమంత్రి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాలపై ప్రతీకారతీర్చుకుని వాటిని బలహీనపరచాలని కేంద్రం అభిలషిస్తున్నదని శ్రీ వెంగళరావు అన్నారు.

తనపైన, తన మంత్రివర్గంపైన వచ్చిన ఆరోపణలపై సంజాయిషీ ఇవ్వవలసినదిగా కోరుతూ హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్ వ్రాసినలేఖ ఇంతవరకూ చేరలేదని ముఖ్యమంత్రి అన్నారు. ఆ లేఖ తనకు చేరిన తర్వాత వారం రోజులలోగా కేంద్రానికి జవాబు వ్రాయగలనని ఆయన చెప్పారు.

అనుచిత చర్య

కేంద్రం, రాష్ట్రంమధ్య సత్సంబంధాల మెరుగుదలకు, వివిధ కార్యక్రమాల అమలుకుగాను కేంద్రానికి పూర్తి సహకారాన్ని అందజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం హామీ యిచ్చినదని. అటువంటప్పుడు కేంద్రం ఈ విధంగా వ్యవహరించడం సబ్బమైన చర్య కాదని శ్రీ వెంగళరావు అన్నారు.

తనపైన, తనమంత్రివర్గంపైన వచ్చిన ఆరోపణలలో కొన్ని చాలా విస్మయాన్ని కలిగించాయని ఆయన చెప్పారు. ఎమర్జెన్సీ కంట్రోల్ రద్దుచేయడమనేది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినది కాదని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఆహార మండలాలను రద్దుచేయడంపై వచ్చిన ఆరోపణను ప్రస్తావిస్తూ, రైతులకు లాభదాయకమన్న సదుద్దేశ్యంతోనూ, బ్లాక్‌మార్కెట్ పట్ల అవినీతికి అవకాశం లేకుండా చేయడానికి ఈ చర్య తీసుకున్నట్టు శ్రీ వెంగళరావు చెప్పారు.

ప్రపంచ తెలుగు మహాసభల పేరిట నిధులు వసూలు విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇందుకు సంబంధించిన అకౌంట్స్‌ని ఆడిట్ అయ్యాయని, వాటిని విధాన సభకు సమర్పించడం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు.

ధన దుర్వినియోగం ఆరోపణ ఖండన

శ్రీ సంజయ్ గాంధీ రాష్ట్రంలో పర్యటించినప్పుడు పెద్ద ఎత్తున అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగంచేసి, అధిక ధన వ్యయంతో ఒక రంగుల చిత్రాన్ని నిర్మించినట్లు వచ్చిన ఆరోపణపై ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ, రంగుల చిత్రాన్ని నిర్మించిన మాట నిజమేనని. అవిధానాన్ని దుర్వినియోగం చేశారనడం సబ్బమైనది కాదని అన్నారు. ఆ చిత్రం ప్రదర్శింపబడినదీ లేనిదీ తనకు కూడా తెలియదని చెప్పారు.

తన మంత్రివర్గ సహచరులు శ్రీభట్టం శ్రీరామమూర్తి, శ్రీ కె. వి. కేశవులపై చేసిన ఆరోపణల విషయాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించి, వీరిపై వచ్చిన ఆరోపణలు నిరాధారమని తేలినవిషయం అందరికీ తెలిసినదేనని అన్నారు.

శ్రీ భట్టం శ్రీరామమూర్తి తీసుకున్న టి.ఎ., డి.ఎలకు సంబంధించిన పత్రాలన్నీ తనవద్దనే ఉన్నాయని, వాటిని చూపడానికి సంసిద్ధమేనని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ కె.వి. కేశవులపై వచ్చిన ఆరోపణలను ప్రస్తావిస్తూ, వీటిపై విధానసభలో సవివరంగా చర్చజరిగిన విషయాన్ని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ ఆరోపణల పరిశీలనకు సభా కమిటీని నియమించడం జరిగిందని ఆయన చెప్పారు.

కొండా లక్ష్మణ్ దోషి

రాష్ట్ర మంత్రివర్గంపై ఆరోపణలు చేస్తూ కేంద్రానికి సమర్పించిన వినతి

(మిగతా 4వ పేజీ 4వ కాలంలో)



భారత దేశానికి సోవియట్ ఆర్థిక సహాయం, కమ్యూనిస్టులకు సంబంధించిన ఉన్నందాలపై ఏప్రిల్ 27న న్యూఢిల్లీలో భారత విదేశాంగ మంత్రి శ్రీ అటల్ బిహారీ వాజపేయి, సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో సంతకాలు చేస్తున్న దృశ్యం.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీపై కేంద్రమంత్రి ప్రకటనపట్ల ముఖ్యమంత్రి నిరసన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 28

విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటు పై కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ బిజూపట్నాయక్ పదేపదే చేసిన ప్రకటనల పట్ల ముఖ్య మంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు నిరసన వ్యక్తం చేశారు.

ఢిల్లీనుండి ఇక్కడికి తిరిగి వచ్చిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉక్కు కర్మాగారానికి అవసరమయ్యే నీరు విశాఖ పట్నంలో లభ్యం కాదేమోనని శ్రీ పట్నాయక్ సందేహాలు వ్యక్తం చేయడం తనకు విస్మయం కలిగిస్తున్నదని ఆయన అన్నారు. కర్మాగారానికి నీటి సరఫరా విషయంలో దస్తూర్ అండ్ కంపెనీ సమర్పించిన ప్రాజెక్టు నివేదికను ఉన్నంగా పరిశీలించవలసిందిగా శ్రీ పట్నాయక్‌ను ఆయన కోరారు.

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వం ఏం చేసింది, దానికి వ్యతిరేకంగా చెయ్యాలన్నదే జనతా ప్రభుత్వం ఉద్దేశమని శ్రీ పట్నాయక్ ప్రకటనలు సూచిస్తున్నట్లు ఆయన అన్నారు.

"ఇది చాలా ప్రమాదకరమైన విధానం," అని ఆయన హెచ్చరించారు.

అసెంబ్లీ ఎన్నికల్లో భిన్నాభిప్రాయాలు

విధానసభకు సత్వరం ఎన్నికలు జరిపే విషయంలో, రాష్ట్ర కాంగ్రెస్‌వాదులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నట్లు శ్రీ వెంగళరావు తెలియజేశారు. ఎవరి అభిప్రాయాలు ఎలావున్నా, అందరూ కాంగ్రెస్ అభిప్రాయపర్గం నిర్ణయాలు కట్టుబడి ఉండవలసిందేనని ఆయన వివరించారు.

అయితే ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనాయకులతో ఈ విషయం పై చర్చించలేదని ఆయన తెలిపారు.

రేపు జరుగనున్న రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సమావేశానికి శ్రీ పి. వి. రాజు, శ్రీ కె. రమణారావు హాజరవుతారు.

తమిళనాడుకు కృష్ణా జలాలు

శ్రీశైలం నుండి మద్రాసుకు పైపులైన్ ద్వారా కృష్ణా జలాలను సరఫరా చేసే ప్రసక్తి లేదని, ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలనుండి మాత్రమే తమిళనాడుకు నీటి సరఫరా సాధ్యమని, అయితే ఇండుకయ్యే ఖర్చులో కొంత తమిళనాడుకూడా భరించ వలసి వున్నదని. ఎంత భరించాలన్న విషయం పరస్పర సంప్రదింపుల ద్వారా నిర్ణయించ వలసి వుంటుందని ఆయన వివరించారు.

ఎ.ఐ.సి.సి. అధ్యక్ష పదవికి కాసు పోటీచేసే అవకాశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 28

ఎ.ఐ.సి.సి అధ్యక్ష పదవికి మాజీ హోం మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పోటీ చేయడం కాయమని అయన సన్నిహిత వర్గాలవారు నమ్మకంగా తెలియజేశారు.

పలువురు రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, ఎ.ఐ.సి.సి సభ్యులు శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలసి, కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేయవలసిందిగా ఆయనను మరి మరీ కోరుతున్నారని. అయనకు సంపూర్ణ మద్దతు ఇవ్వగలమని హామీకూడా ఇస్తున్నారని అనుకుంటున్నారు.

అధ్యక్ష పదవికి శ్రీ బ్రహ్మానందరెడ్డి అభ్యర్థిత్వం విషయంలో శ్రీమతి ఇందిరా గాంధీ ఇప్పటికీ సుముఖంగానే వున్నారని ఆ వర్గాలవారు చెప్పారు.

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ జరిగినప్పుడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలకు చెందిన ఎ. ఐ. సి. సి సభ్యులలోనూ అధికశాతం మంది శ్రీ బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా కాలరని ఆ వర్గాలవారి అభిప్రాయం.

కాంగ్రెస్‌కు రహస్య వేతనాల సంఘం అధ్యక్షుని రాజీనామా

హైదరాబాద్, ఏప్రిల్ 28 (సమాచార్)

రాష్ట్ర రహస్య వేతనాలసంఘం అధ్యక్షులు, "డైలీ న్యూస్" దిన పత్రిక మాజీ సంపాదకులు అయిన శ్రీ కె. కేశవరావు, కాంగ్రెస్‌నుండి రాజీనామాచేసి ప్రభుత్వంలో కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు నేడు ప్రకటించారు.

కాంగ్రెస్‌పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్న తీరువల్ల తన అభిప్రాయాలు తెలిసినవేనని. ప్రభుత్వ అత్యాచారాలపట్ల నిరసన ప్రకటించడంలో తా నెప్పుడూ వెనుకాడలేదని ఆయన అన్నారు.

అత్యవసర పరిస్థితి కాలంలో విధ్వంసకారులుగా, నిర్బంధంగా ప్రవేశించబడిన, ప్రభుత్వ కమిటీలలో అట్లాగే మార్చబడిన సంస్థలు తమ పత్రికను బ్లాక్‌లిస్టులో పెట్టారని, సెన్సార్‌షిప్ పట్టరీ చట్టాలవల్ల విసనసగా తాను పత్రికా సంపాదకత్వానికి రాజీనామా చేసానని శ్రీ కేశవరావు పేర్కొన్నారు.

పార్టీ ప్రస్తుతం వ్యవహరిస్తున్న తీరు నిరాకారంగా ఉందని నాయకులు గుణపాఠాలు నేర్చుకోనట్లు స్పష్టపడుతున్నదని ఆయన అన్నారు.

ఎ. ఐ. సి. సి సమావేశాల స్థలం మార్పు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (సమాచార్)

రేపు లోక్‌సభలో జరుగనున్న అవిశ్వాస భారత కాంగ్రెస్ కమిటీ సమావేశం ఇక్కడి పార్టీ ప్రధాన కార్యాలయంలో కాకుండా పవలంకరు హాలులో జరుగుతుందని అధికార రీత్యా ప్రకటించారు. కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక, కార్యాచరణ సంఘానికి పదిమంది సభ్యుల ఎన్నిక కేంద్ర ఎన్నికల కమిటీ ఎన్నిక ఈ సమావేశంలోని ముఖ్యాంశాలు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పరాజయాల విషయంపై కూడా చర్చ జరుగుతుంది.

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నిక జరగాలని వెంగళరావు సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 28 (సమాచార్)

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ కార్యవర్గం, జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్షుల సంయుక్త సమావేశం రేపు ఇక్కడ జరుగుతుంది.

ఇటీవలి లోక్‌సభ ఎన్నికల ఫలితాలను సమీక్షించి రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితిని గురించి చర్చించి భావి కార్యక్రమాన్ని ఈ సమావేశం రూపొందిస్తుంది.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావులో సహా పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ టి. సుబ్బరామయ్య, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు, కేంద్రప్రభుత్వ మాజీమంత్రి శ్రీ కొత్త రమణారావుయ్య సమావేశంలో ప్రసంగిస్తారు.

సంస్థాగత వ్యవహారాలను గురించి కూడా సమావేశం చర్చించగలదని తెలుస్తోంది. ఎన్నికల కోసం సిద్ధం కావాలి-అని ముఖ్యమంత్రి అన్నారు.

అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ జరిగితే ప్రత్యేకంగా ఏలాగ అభ్యర్థిని బలపరచాలన్న విషయం సమావేశంలో చర్చిస్తారా అని ప్రశ్నించగా "పోటీ ప్రశ్నేముంది? ఏకగ్రీవంగా ఎన్నుకోవాలి కాంగ్రెసువాదులలో ఐకమత్యం నేటితక్షణావసరం" అని శ్రీ వెంగళరావు అన్నారు.

కొత్త గవర్నరు మే 4న ఇక్కడికి వస్తారని. మరుసటిరోజు ఆయన ప్రమాణ స్వీకారం చేస్తారు. రాబట్టి ఏ. ఐ. సి. సి. సమావేశానికి తాను హాజరు కాలేనని ఆయన అన్నారు.

పోటీ అనివార్యమని నారపరెడ్డి ప్రకటన

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సన్నిహిత సహచరుడు శ్రీ రొండా నారపరెడ్డి ముఖ్యమంత్రి ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని పెంపొందింప జేయడానికి అధ్యక్ష పదవికోసం పోటీ జరుగడం అనివార్యమని అన్నారు.

ఐకమత్యమే అభిప్రాయం గురించి మాట్లాడే అర్హత శ్రీ వెంగళరావుకు లేదని ఆయన కేవలం మీడియా తత్వంతో వ్యవహరిస్తున్నారని శ్రీ నారపరెడ్డి అన్నారు. దెప్పడానికి ముందుతాను స్వయంగా ఆలోచించాలని ఆయన అన్నారు.

గనిప్రమాదంలో ఇద్దరిమృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 28

కడపజిల్లా బ్రహ్మణ పల్లెలోని గనిలో పైకప్పు కూలడంవల్ల విన్న ఇద్దరు మరణించారు. నలుగురు గాయపడినారు, గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్చారు. వారి పరిస్థితి మెరుగవుతున్నది. ఈ ప్రమాదాన్ని గురించి చర్చించవలసి ప్రారంభించారు. ఈ గనిని రాష్ట్రమైనింగ్ కార్పొరేషన్ నిర్వహిస్తున్నది.

జననాలరేటు తగ్గించడానికి కొత్తగా లక్ష్యాలు నిర్ధారణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (సమాచార్)

నెలకు వదిలక్షల వంతున పెరుగుతున్న దేశ జనాభాను అదుపుచేయడానికి కేంద్ర ప్రభుత్వం నేడు కొత్త లక్ష్యాలు ప్రకటించింది.

రాష్ట్రాల ఆరోగ్యమంత్రుల రెండు రోజుల సమావేశానికి నేడిక్కడ ప్రారంభోత్సవంచేస్తూ కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ ఈ లక్ష్యాలను ప్రకటించారు. ప్రస్తుతం వెయ్యికి 35.4 ఉన్న జననాల రేటును 1979 నాటికి వెయ్యికి 30 వంతున, 1984 నాటికి వెయ్యికి 25 వంతున తగ్గించాలని నిర్ధారించినట్టు ఆయన వివరించారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమాల అమలులో ఎట్టినిర్బంధం ఉండబోదని కూడా ఆరోగ్య మంత్రి స్పష్టం చేశారు.

నూతన కుటుంబ సంక్షేమ పథకానికి సంబంధించిన విధానాలనుకూడా శ్రీ రాజ్‌నారాయణ్ నేడు ప్రకటించారు. ఈ విధానం మేరకు ఎవరికీ నిర్బంధంగా కుటుంబ నియంత్రణ అవలేపట్లు చేయరు. అయితే స్వచ్ఛందంగా కుటుంబ సంక్షేమ పథకాన్ని అమలుచేసే దంపతులకు మాత్రం ఉచిత వైద్య సదుపాయాల వంటి కొన్ని సౌకర్యాలను కల్పిస్తారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమాల అమలుకోసం రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించే వివిధ పథకాలకు కేంద్రం సహాయం అందజేస్తుందని ఈ విధాన ప్రకటనలో హామీఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమోదించిన కుటుంబ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం ప్రభుత్వానికి, స్థానిక సంస్థలకు, స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే వరాలపైన పూర్తిగా అదాయపు పన్ను మినహాయింపు ఇవ్వాలని కూడా నిర్ణయించారు.

కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకున్న వ్యక్తికి మళ్ళీ సంతానం అనవసరమయిన పరిస్థితి ఏర్పడితే అందుకు అవసరమయిన అపరేషను కూడా ఉచితంగా చేస్తారు.

కుటుంబ సంక్షేమ పథకం అమలుకు మరొపక్క శ్రీవిద్యాస్థాయిని పెంపొందించడానికి ఈ విధానంలో అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఆడపిల్లలకు 18 ఏళ్ళు, మగవారికి 21 ఏళ్ళు కనీస వివాహ వయస్సుగా నిర్ణయిస్తూ శాసనం చేయాలనికూడా ఈ విధానంలో ఉద్దేశించారు. "కార్మిక సంఘాలు, వాణిజ్య, సహకార సంఘాలు, పంచాయతీలు మొదలయిన సంస్థల సిబ్బంది ఈనమకం అమలుకు ప్రజలలో ప్రచారం చేస్తారు.

చికిత్సకై జె.పి. రేపు అమెరికా పయనం

బొంబాయి, ఏప్రిల్ 28 (సమాచార్)

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చికిత్సకై శనివారంనాడు అమెరికా వెళుతున్నారు.

శ్రీ జయప్రకాశ్ రక్తపుడ్డి చికిత్సకు అవసరమైన స్వల్ప శస్త్రచికిత్స చేయడానికి ఆయనను అమెరికాలో సీటిలోని ప్రఖ్యాత రక్తపుడ్డి చికిత్సా కేంద్రానికి పంపాలని బ్లాక్ అస్పత్రి వైద్య నిపుణులు నిర్ణయించారు. శ్రీ జయప్రకాశ్ అందుకు అంగీకరించారు.

సీటిలో రక్తపుడ్డి కేంద్రంలోని డాక్టర్ మాక్ అట్టి శస్త్రచికిత్సలో నిపుణులని. ఆ శస్త్రచికిత్స ఎర్రజుట్టు ఇండియాలోని శస్త్రచికిత్స నిపుణులకు తెలిసినదే అయినప్పటికీ ఇంత పరిధా అట్టి శస్త్రచికిత్స చేసే అవకాశం వారికి లభించనందున శ్రీ జయప్రకాశ్‌ను అనుభవజ్ఞుడైన శస్త్రచికిత్స నిపుణుని పద్ధతి పంపవలసి వచ్చిందని తాము భావిస్తున్నామని బ్లాక్ అస్పత్రి వైద్యవ్యవహారాల సంయుక్త డైరెక్టర్ డాక్టర్ రిందా నేడిక్కడ విలేకరులకు తెలియజేశారు.

ఐ.డి.ఎ. నుండి 340 కోట్ల డాలర్లరుణం లభించేసూచన

వాషింగ్టన్, ఏప్రిల్ 28 (సమాచార్)

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నుండి భారతదేశానికి 1978జూన్‌నుండి 1981జూన్ అభివృద్ధి కుంటుపడినసంవత్సరాలకాలంలో 340కోట్ల డాలర్ల రుణసహాయం లభించే అవకాశం ఉంది.

ప్రపంచ బ్యాంకు అనుబంధ సంస్థ అయిన అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ కొంత సులభ షరతులపైన రుణాలు ఇస్తుంది. ఈ సంస్థ మొత్తం నిధులలో భారతదేశానికి ఇంతకాలం 40శాతం నిధుల దాకా లభిస్తూ వచ్చాయి. అయితే ఇటీవల అమెరికా మొదలైన దేశాల ప్రైవేటీకరణ వల్ల ఈసారి అంత మొత్తం లభించక పోవచ్చునని భావించారు. అంతేకాక లోగడకన్నా ఈసారి ఈ సంస్థ నిధులు మొత్తాన్ని పెంచాలని కూడా సంకల్పించినందువల్ల అ హెచ్చింపునకు అనుగుణంగా భారతదేశం వాటా కూడా పెరిగి 40 శాతానికి పెరగకపోవచ్చునన్న భావన కలిగింది. దాని ఇటీవలి లోక్‌సభ ఎన్నికల తర్వాత అమెరికా వైఖరి సడలిరావటంలో ఈ సందేహాలు చాలావరకు తొలగిపోయాయి.

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ మూడేళ్లకొకసారి చొప్పున వివిధ దేశాల నుండి నిధులను స్వీకరించి వర్ధమాన దేశాలకు సహాయం చేస్తుంది.

అట్లా ఈసారి (1978-81) తీసుకోవడం అయిదవ దఫా అవుతుంది. ఈసారి

(మిగతా 4వ పేజీ 5వ కాలంలో)

యు. పి. గవర్నర్ నగరానికి రాక

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 28

ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు లక్నో నుండి ఇక్కడికి విమానంలో వచ్చారు.

నిరాహార దీక్షకు అమృతరావు నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 28 (సమాచార్)

విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం నిర్మాణం ప్రతిపాదనను ప్రభుత్వం వెనుకంచుకోకుండా చూసే నిమిత్తం, వచ్చే నెల 1వ తేదీనుండి అమరణ నిరాహార దీక్ష జరుపుతున్నట్లు శ్రీ టి. అమృతరావు నేడిక్కడ ప్రకటించారు. విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం నిర్మించాలని కోరుతూ 1966లో అయన 20 రోజులపాటు నిరాహారదీక్ష జరిపారు.

కార్టర్, బ్రెజ్నేవ్ సమావేశం జరిగే సూచన

అక్కరాజ్యసమితి, ఏప్రిల్ 28

ఈ సంవత్సరాంతంలోగా అమెరికా అధ్యక్షులు జిమ్మీకార్టర్, సోవియట్ నాయకులు లియోనిడ్ బ్రెజ్నేవ్ మధ్య సమావేశం జరిగే అవకాశం "లేకపోలేదని సోవియట్ విదేశాంగ శాఖ సమాచార సర్వీసుల డైరెక్టర్ లతీఫ్ దుస్సుదోవ్ నిన్న ఇక్కడ పత్రికల వారికి చెప్పారు.

356వ నిబంధనక్రింద అసెంబ్లీలరద్దును కోర్టులు ప్రశ్నించడానికే వీలులేదని వాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (సమాచార్)

విధానసభల రద్దుకేసులో కేంద్రప్రభుత్వ న్యాయవాది అయిన అదనపు సొలిసిటర్ జనరల్ శ్రీ సోలీ సొహ్రాబ్‌జీ నేడు సుప్రీంకోర్టులో తన వాదనలను కొనసాగిస్తూ, ఏవిధిస్థితులు ఉన్నాయన్న అభిప్రాయంలో రాష్ట్రపతి విధానసభలను రద్దు పరుస్తారో అట్టి పరిస్థితులు నిజంగా ఉన్నాయా లేదా అన్న విషయం విచారించే అధికారం అసలు ఏకోర్టుకూ లేదని అన్నారు.

అట్లా రద్దు పరచడానికి రాష్ట్రపతికి అధికారం ఇస్తున్న 356వ రాజ్యాంగ నిబంధన పరిధి చాలా విస్తృత మయినట్టిదని. ఆయా పరిస్థితులను పరిశీలించి సంతృప్తి చెందిన మీదట. మంత్రి మండలి సిఫారసు మేరకు అయన విధాన సభలను రద్దు పరుస్తారని శ్రీ సోహ్రాబ్‌జీ వివరించారు.

పరిపాలక ప్రభుత్వం రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేయలేకపోతే, రాష్ట్రపతి నిర్ణయాన్ని గురించి విచారించే అధికారం కోర్టులకు లేదని లోగడ సుప్రీం కోర్టు. ప్రివీకౌన్సిల్ కూడా అనేక తీర్పులలో చేసిన స్పష్టీకరణలను అయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

రకరకాల పరిస్థితులను బట్టి రాష్ట్రపతి ఈ ప్రత్యేకాధికారాలను వినియోగిస్తారని, వాటిని రాజకీయపరంగా పరిశీలించాలే తప్ప న్యాయ కోణంలో కాదని. ఇది రాజ్యాంగ పరమైనదే అంతర్గతమైనదని శ్రీ సొహ్రాబ్‌జీ వాదించారు.

శ్రీ సొహ్రాబ్‌జీ వాదనలు మధ్యాహ్నం వరకు సమయానికి ముందే పూర్తయ్యాయి. ఆయన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున మాజీ అటార్నీ జనరల్ శ్రీ నిరేన్ డే మాజీ న్యాయమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే, శ్రీ మదన్ దాటియా వాదించారు.

ఉత్తరప్రదేశ్, పంజాబ్ విధానసభ సభ్యుల పక్షాన శ్రీ ఆర్. కె. గార్గ్ రేపు సమాధానమిస్తారు.

ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ: విధానసభల రద్దు గురించి తుది నిర్ణయం తీసుకోవడానికి ముందు సుప్రీం కోర్టు తీర్పుకోసం కేంద్ర ప్రభుత్వం ఎదురు చూస్తున్నది.

కోర్టులో ఉదయం పక్షాల వాదనలు రేపు పూర్తి కాగలవని భావిస్తున్నారు.

ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వాల తరఫున మాజీ అటార్నీ జనరల్ శ్రీ నిరేన్ డే మాజీ న్యాయమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే, శ్రీ మదన్ దాటియా వాదించారు.

ఉత్తరప్రదేశ్, పంజాబ్ విధానసభ సభ్యుల పక్షాన శ్రీ ఆర్. కె. గార్గ్ రేపు సమాధానమిస్తారు.

ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ: విధానసభల రద్దు గురించి తుది నిర్ణయం తీసుకోవడానికి ముందు సుప్రీం కోర్టు తీర్పుకోసం కేంద్ర ప్రభుత్వం ఎదురు చూస్తున్నది.

కోర్టులో ఉదయం పక్షాల వాదనలు రేపు పూర్తి కాగలవని భావిస్తున్నారు.

ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వాల తరఫున మాజీ అటార్నీ జనరల్ శ్రీ నిరేన్ డే మాజీ న్యాయమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే, శ్రీ మదన్ దాటియా వాదించారు.

ఉత్తరప్రదేశ్, పంజాబ్ విధానసభ సభ్యుల పక్షాన శ్రీ ఆర్. కె. గార్గ్ రేపు సమాధానమిస్తారు.

ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ: విధానసభల రద్దు గురించి తుది నిర్ణయం తీసుకోవడానికి ముందు సుప్రీం

పంచాంగం

శుక్రవారం, ఏప్రిల్ 29

సృష్టి శ్రీ చాంద్రమాన శోభకృన్నామ సంవత్సర చైత్ర శుక్ల పక్షమి ఉదయం గం. 7.12 నిలి వరకు. తదుపరి పాడ్యమి పుష్య రాత్రి (శ్రీలంకాయమానం) గం. 4.02 నిలి వరకు. తర్వాత ఉత్తర నక్షత్రం మధ్యాహ్నం గం. 12.28 నిలి నుండి గం. 2.02 నిలి వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయం కొత్త వ్యాపారము ప్రారంభించినవారు ప్రయాణములకు ఉద్యోగ ప్రయత్నములకు, స్వీకరించినవారు శుభము

మధ్యాహ్న సాయంసమయములు క్రీడారంగ సంబంధ విషయములకు విహారంగ శుభములు శుభము.

ఆంధ్రభూమి

శుక్రవారం, ఏప్రిల్ 29

ఇండియా రష్యాల అనుబంధం

ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్‌గారికి ఉన్నతపదవుల నిర్వహణ కొత్తకాదు.- 1967 నుండి మంత్రి పదవులు నిర్వహించడమే కాక, కేంద్రంలో ఆర్థికమంత్రిగా, డెప్యూటీ ప్రధానిగా తన సమున్నత నిండుగా నిరూపించిన పరిపాలకుడు.- విదేశాల్లో ఎన్నోసార్లు కేంద్రమంత్రిగా పర్యటించారు.- దౌత్య మర్యాదలు, విదేశ ప్రభుత్వ ప్రతినిధులతో వ్యవహరించే తీరు, అన్నీ తెలిసిన పాతకాపు.- శ్రీ అటల్ బిహారీవాజ్‌పాయ్ సంగతి వేరు.- ఇంతకాలమూ ప్రతిపక్ష నాయకునిగానే ఆయన రాజకీయ జీవితం గడిచింది.- అంచేత మంత్రిపదవి నిర్వహణ— అందులోనూ కేంద్రంలో.- ఆయనకు తొలి అనుభవం.- పైగా ఆయనకు విదేశాంగశాఖ అప్పగించారు శ్రీ మొరార్జీ.- విదేశాంగశాఖ నిర్వహణ అంటే మాటలు కాదు.- అంతర్జాతీయ వ్యవహారాల సూక్ష్మావగాహన, డిప్లొమసీ, అన్నీ ఉండాలి. తెలివితేటలు.- స్వాతంత్ర్యానంతరం చాలా సంవత్సరాలు విదేశాంగ శాఖను పండితనెహ్రూ స్వయంగా నిర్వహించేవారు.- శ్రీ వాజ్‌పాయ్‌గారు ఆశాఖ చేబట్టాక, ఇటుచునిలరోజులు గడిచాయో లేదో, సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికో అధికారికంగా ఢిల్లీ వచ్చి, కేంద్రంతో మంతనాలుజరిపారు.- ఆయన కున్న అనుభవం యింతా అంతా కాదు.- అంతర్జాతీయ వ్యవహారాలు ఆయనకు కొట్టిన పిండి.- అలాంటి అనుభవజ్ఞుడితో శ్రీ వాజ్‌పాయ్ ఎలా వ్యవహరిస్తారోనని రాజకీయ పరిశీలకులు ఆతంగా ఎదురు చూశారు.- అందులోనూ సమయం ఎలాంటిది?- కేంద్రంలో మొట్టమొదటిసారిగా కాంగ్రెసేతర ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.- రష్యా పాలకులకు చిర పరిచితురాలైన శ్రీమతి గాంధీ ఇప్పుడు ప్రభుత్వ లాయల్లో ఎక్కడా లేరు.- పటం ఒక్కసారిగా తిరగబడింది.

బహుశా పటం తిరగబడినందువల్లనే శ్రీ గ్రోమికో హులాహులాటిన ఢిల్లీ వచ్చారు.- కొత్త కేంద్ర ప్రభుత్వం ఏ రకానిది? ఇకముందట ఢిల్లీ- మాస్కో సంబంధాలు ఎలా ఉండబోతాయి.- స్వయంగా తెలుసుకుని, ముఖాముఖి నాలుగు సంగతులూ చర్చించడానికి వచ్చారు.- సోమవారంనాడు శ్రీ గ్రోమికోకు ఢిల్లీ విమానాశ్రయం దగ్గర నుండి, బుధవారం మధ్యాహ్నం ఆయనకు వీడ్కోలిచ్చే వరకూ శ్రీ వాజ్‌పాయ్ వ్యవహరించిన తీరూ, ప్రదర్శించిన హుందాతనం చూస్తే, విషయజ్ఞులందరికీ ఆశ్చర్యమిళితమైన ఆనందం కలిగింది.- వెనుకటి విదేశాంగ మంత్రులందరికంటె మిన్నగా రాణించారు.- విదేశాంగ శాఖను నిర్వహించడం, విదేశ ప్రతినిధులతో మంతనాలు నెరపడం, ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అన్నంత ప్రతిభతో వ్యవహరించారు.- దేశ ప్రతిష్ఠనూ, తన ప్రతిష్ఠనూ, ఇనుమడింపచేశారు.- శ్రీ మొరార్జీ కూడా చేయూతనిచ్చినమాటనా స్తవమేగాని, శ్రీ వాజ్‌పాయ్ స్వయంప్రకాశంఉన్ని నాయకుడనీ, విదేశాంగశాఖకు అద్భుత ప్రతిభతో సారథ్యం వహించగలరనీ తిరుగులేకుండా రుజువైంది.- శ్రీ గ్రోమికోకుసైతం ఇదొక నూతనానుభవమన డానికి సందేహం లేదు.- కొంత కనువిప్పు కూడా కలిగి ఉండాలి.- నెహ్రూ అనంతరం విదేశాంగశాఖను ఎవరునిర్వహించినా, మాస్కోకు ఒక్క నెహ్రూ కుటుంబంతోనే ఎక్కువ పరిచయం.- ఇంతవరకూ మన విదేశాంగ విధానాన్ని, ముఖ్యంగా రష్యాతో సంబంధ బాంధవ్యాలను, తీర్చిదిద్దినది నెహ్రూ కుటుంబమే.- కాంగ్రెస్ రాజకీయాలపద్ధతి మాస్కోకు తెలుసును.- 30 దీర్ఘ సంవత్సరాలపాటు కాంగ్రెస్ ఏకచ్ఛత్రాధిపత్యం అనంతరం, వేరొకపార్టీ అధికారంలోకివచ్చింది.- రష్యా అంతర్జాతీయ వ్యూహంలో భారతదేశానికి ప్రముఖ స్థానం ఉంది.- ఇకముందు ఇండియా-రష్యా సంబంధాలు ఎలా ఉండబోతాయో తెలుసుకోవడం రష్యాకుఅవసరమైంది.- అందుకే గ్రోమికో ఢిల్లీ వచ్చారు.- జనతా ప్రభుత్వం అధికారం స్వీకరించిన అనంతరం, మొట్టమొదట ఢిల్లీ వచ్చిన విదేశ ప్రభుత్వ ప్రతినిధి శ్రీ గ్రోమికో.

ప్రభుత్వం మారినంతమాత్రాన మనవైదేశిక విధానంలో మౌలికమైన మార్పులేవీ రాబోవనీ. ఇండియా—రష్యా ప్రత్యేక సంబంధాలు ఎప్పటివలెనే కొనసాగుతాయనీ, శ్రీ వాజ్‌పాయ్ స్పష్టం చేశారు.- 1971 ఇండో-సోవియట్ ఒప్పందానికి జనతా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని హామీ యిచ్చారు.— భారత-సోవియట్ మైత్రి కాల పరీక్షకు నిలబడింది.- మున్ముందు కూడా యీ మైత్రి కొనసాగడమేకాక, దృఢతరమవుతుందని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.- భారత దేశంలో భారీపరిశ్రమల అభివృద్ధికి సోవియట్ రష్యా చేసిన సహాయాన్ని భారత ప్రభుత్వమూ, ప్రజలూ ఎన్నడూ మరిచిపోలేరని శ్రీ వాజ్‌పాయ్ నొక్కి వక్కాణించారు.- భారతదేశం క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కొన్న ప్రతి ఘట్టంలోనూ ఆదుకున్నందుకు రష్యాకు భారత దేశం కృతజ్ఞతలర్పిస్తుందన్నారు వాజ్‌పాయ్. "మాకు అన్నీ జ్ఞాపకం ఉన్నాయి.- అంచేత రష్యాతో స్నేహానికి మేము ప్రత్యేక విలువనిస్తాము," అని స్పష్టీకరించారు. ఇండియా అలీన విధానాన్నే అనుసరిస్తుందన్నారు.— సంవత్సరాల తరబడి క్రమానుగతంగా ఇండియా రూపొందించుకున్న వైదేశికవిధానాలు, ఏర్పడ్డుకున్న అంతర్జాతీయ సంబంధాలు, ఒక్కసారిగా మారబోవు.— ఏ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినా, విధిగా అనుసరించవలసిన వైదేశిక విధానాలు, కొన్ని ఉంటాయి.- జాతి శ్రేయస్సుకూ, భద్రతకూ అవి ఎంతో అవసరం.- ఈ దృష్టితోనే చర్చలు అరమరికలు లేకుండా జరిగాయి.- శ్రీ వాజ్‌పాయ్ ప్రసంగాలలో ఒక ప్రత్యేకత కనిపించింది.- సోవియట్ రష్యాతో మైత్రీ సంబంధాలు యథాప్రకారం కొనసాగుతాయని చెప్పారేగాని, అందుకోసం అమెరికావంటి "సామ్రాజ్యవాద దేశాల్ని" తెగనాడలేదు, తూర్పారబట్టలేదు.- అలాంటి అవసరం ఏముంది? రష్యాతో మైత్రి అమెరికాతో సత్సంబంధాలసాధనకు అవరోధం కాదు. కాకూడదు.- అలా వ్యవహరించడమే నిజమైన అలీనవిధానం.- మనకు అన్ని దేశాలతోనూ మైత్రి కావాలి.- రష్యా అందించిన సహాయానికి విధిగా కృతజ్ఞత చూపించవలసిందే కాని, అందుకోసం రష్యా వైదేశిక విధానపు అడుగుజాడల్లో నడవనక్కర లేదు.-

చర్చల అనంతరం, ఉభయదేశాల ప్రతినిధులూ మూడు ఒప్పందాలపైన సంతకాలు చేశారు.- రష్యా మనకు కొత్తగా 235 కోట్ల రూపాయలమేరకు రుణ సహాయం అందచేస్తుంది.- ఉభయదేశాలమధ్య వాణిజ్యం సాలినా 160 కోట్ల రూపాయల మేరకు పెంచుతారు.- కాశ్మీర్—తాష్కెంట్‌ల మధ్య "ట్రోపోస్కాటర్" పద్ధతి కమ్యూనికేషన్ చానల్స్‌ను స్థాపిస్తారు.- వీటిలో పెద్ద విశేషం ఏదీలేదు.- పరస్పర సుహృద్భావ సూచనగా యీ ఒప్పందాలు జరిగాయి. గ్రోమికో పర్యటనానంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో ఉభయ దేశాలకూ కొన్ని అంతర్జాతీయ వ్యవహారాల పట్ల ఉన్న ఏకాభిప్రాయాలను పేర్కొన్నారు.- అలీన విధానానికి అంతర్జాతీయ రంగంలో ఉన్న ప్రాముఖ్యం, దాని అవసరం, వర్ధిల్లడానికి దేశాలకు సంపన్న రాజ్యాల నుండి అవసరంగా ఆర్థిక సహాయం అందవలసిన ఆవశ్యకతా, హిందూ మహాసముద్ర ప్రాంతాన్ని "శాంతి మండలంగా" ఉంచవలసిన అవసరం వీటన్నింటినీ సంయుక్త ప్రకటనలో పొందుపర్చారు.- నెనుకటి సంయుక్త ప్రకటనలకూ దీనికీ ఉన్న వ్యత్యాసాన్ని గమనించాలి.- సూత్రాలనూ, ఆశయాలనూ పేర్కొన్నారుగాని, యితర రాజ్యాలకుపాద విమర్శలూ, సామ్రాజ్యవాద, వలసవాద ఖండనలూ లేవు.- ప్రకటన ఎంతో హుందాగా ఉంది.- భారత- సోవియట్ మైత్రి బహుధా నాంఛనీయమేగాని, భారతదేశంపై సోవియట్ రష్యాకు మితిమీరిన ప్రభావం ఉందనేఅభిప్రాయం లోకానికి కలిగించరాదు.- ఈ అంశాన్ని శ్రీ వాజ్‌పాయ్ అన్యాపదేశంగా సూచించారు. అది ఎంతో అవసరం.

యథాతథం

స్వాతంత్ర్య భారతదేశంలో పత్రికావ్యవస్థనుదానిస్థాయిలో, ఇందిరాగాంధీ పాలన కాంగ్రెస్ ప్రభుత్వానికి; ఈ దానిన ఐదేళ్లపాలనలో ధరల పత్రికల వ్యవస్థను పటిష్ఠ పరచిన గౌరవంతో కేంద్ర ప్రభుత్వానికి జనతాకేంద్ర ప్రభుత్వం ఏర్పడిన మూడు వారాలలోనే భారత పత్రికా వ్యవస్థకు తగినంతగా స్వేచ్ఛ లభించింది; అంటే రాబోయే ప్రభుత్వ ప్రచారసాధనాలను యాంత్రాంగాలను (రేడియో టెలివిజన్ అధికారమైన వాటికి) సైతం అపూర్వమైన స్వేచ్ఛ లభించగల సూచనలు కన్పిస్తున్నవి. సుప్రభాతంగా. పట్టి బట్టంగా స్వాతంత్ర్యాన్ని ప్రసాదించడమేగాక అందులో కూడ పత్రికా స్వేచ్ఛను హృదయపూర్వకంగా గౌరవించడానికి సకలంలో పత్రికా విమర్శలను స్వీకరించడానికి ఢిల్లీలోని జనతా పాలకులు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారు. ఈ సందర్భంలో ఒక చిన్న ఉదాహరణ.- ప్రతిరోజు తనను గుర్తించడానికి వస్తున్న పదిహేడు ప్రజలను కలుసుకునే ఓపిక నూతన ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీకి లేదని స్వయంగా విమర్శిస్తున్నారు. పెత్తని చురకలలో ఢిల్లీలోని ఒక ప్రముఖ పత్రికలో అత్యంత ప్రత్యేక ప్రతిని ప్రచురించింది. వెంటనే అధికారి.- అత్యంత ప్రతిచిత్రి— ప్రధానమంత్రి నుండి పిలుపువచ్చింది "నేను పిలవగానే మీరు రావలసిన అవసరం ఏమీ లేదు. కాని మీరు దయచేసి వచ్చారు. కృతజ్ఞతలు. మీ మీద ఒత్తిడి తీసుకరావడానికి ఇక్కడికి పిలువలేదు. తాము ప్రాయవలచుకున్నవి వ్రాస్తే స్వేచ్ఛ పాత్రికేయులకు ఉండాలన్నది నా విశ్వాసం ... నాకు సహిక లేదన్న అభిప్రాయం మీకు ఎందుకు ఏర్పడిందో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాను. ప్రతిరోజు నన్ను చూడడానికి వచ్చే ప్రతివారికి కలిసి హత్తుకోవలనే అనుకుంటాను. కాని, సాధ్యంకావడంలేదు. ప్రధానమంత్రి పదవిని చేపట్టక ముందు ప్రతి ఉత్తరానికి నేనే స్వయంగా జవాబు వ్రాసేవాడిని. అయితే, ఇప్పుడు ప్రతిరోజు పదిహేను పంచల ఉత్తరాలు వస్తున్నాయి!" అని ఆ పత్రిక ప్రతినిధికి శ్రీ మొరార్జి వివరించారు. వాస్తవమే— ప్రతిరోజు ప్రధానమంత్రి స్వయంగా పదిహేనువందల ఉత్తరాలకు సమాధానాలు వ్రాయడం అసాధ్యం. పత్రికలలో ప్రకటితమయ్యే విమర్శకులకు ప్రధానమంత్రి తదితర మంత్రులు స్పందించడం, ఆ విమర్శలను అలక్ష్యం చేయకపోవడం అభినందించవలసిన పరిణామం. ప్రజాతంత్ర వాదులందరు ఈ పరిణామాన్ని హర్షిస్తారు. ఈ పరిణామం అరంభశూరత్వంగానే మిగిలిపోతుందని అభిలషిస్తారు.

అపూర్వ భక్తి

కాంగ్రెసుపార్టీ వర్తమాన పైకిరిసి గమనిస్తుంటే ఆశ్చర్యం వేస్తున్నది. న్యాయవ్యవస్థ మీద, సుప్రీంకోర్టు మీద న్యాయస్థానాలమీద, రాజ్యాంగబద్ధంమీద, ప్రజాస్వామ్య హక్కులమీద, ఇప్పుడు కాంగ్రెసుపార్టీకి ఎన్నడు లేని గౌరవం ఏర్పడింది. తమ సోషలిస్టు ఆశయాలను, కార్యక్రమాలను న్యాయవ్యవస్థ, న్యాయస్థానాలు, రాజ్యాంగబద్ధం పత్రికాస్వేచ్ఛ తీవ్రమైనఅడ్డంకులుగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నిన్నటివరకు జరిపిన ప్రచారపు ప్రతిధ్వనులు ఇంకా విప్పుతూనే ఉన్నాయి; 'అంతిమ నిర్ణయం పార్లమెంటుదే; పార్లమెంటు సార్వభౌమాధికారాన్ని ప్రశ్నించే హక్కు, సమీక్షించేహక్కు, పరిశీలించే హక్కు ఎవరికీ లేదు; సుప్రీంకోర్టులో కూడ లేదు...' అని నిన్న మొన్నటి వరకు క్రింది స్థాయిలోని కాంగ్రెసు గ్రామ సర్పంచు మొదలుకొని అత్యున్నత స్థాయిలోని కాంగ్రెసు ప్రధానమంత్రి వరకు కాంగ్రెసు వాదులందరు ఘంటాపథంగా ఉద్ఘాటిస్తే అర్థాంతరంగా జరిగిన ఏమయాన్ని ప్రజలు ఇంకా మరచిపోనేలేదు. 'అన్యథాశరణం నాస్తి' అని కాబోలు కాంగ్రెసుపార్టీ ఇప్పుడు సుప్రీంకోర్టు ముందు మోకరిల్లింది! ఇటువంటి పరిస్థితిని కాంగ్రెసుపార్టీ ఎదుర్కొవలసి వచ్చినందుకు సంతోషింపవలసిందే. అయితే సంవత్సరాల పరిపాలనం అయిపోయిన తరువాత గూడ మంత్రిగారు చేతులెత్తివస్తున్నట్లుకోర్టు తమకుతాము స్వతంత్రంగా వ్యవహరిస్తున్న ప్రధానిపట్ల కాంగ్రెసు వారు ఇప్పుడు ఎన్నికలన్న ప్రజలన్న భయకంపితులు కావడంలో వింతేమీ లేదు.....

పనీ ప్రలోభం

శ్రీ జగజీవన్‌రాముకు, శ్రీ బహుగుణ నాయకత్వంలోని ప్రజాస్వామ్య కాంగ్రెసు పురోగమనం. ప్రజాస్వామ్య కాంగ్రెసు 'అల్పరలోనే' జనతాపార్టీలో విలీనమవుతుందని, ఇందులో సందేహంఏమీ లేదని ప్రతిరోజు ఒక జనతాపార్టీ నాయకుడు ప్రకటన; అలాటివిం పత్రికలలో ప్రచురితమవుతుంది అప్పుడే జనతాపార్టీలో విలీనం కావడం జరుగదని విలీనం పనయంలో తాము తొందరపడదలచుకోలేదని జనతాపార్టీ మంచికోసమే తమపార్టీ వేరుగా ఉండడం అవసరమని ప్రజాస్వామ్య కాంగ్రెసు నాయకులు ప్రకటిస్తుంటారు. పరస్పర విరుద్ధమయిన ఈ ప్రకటనలు సామాన్యులను చాలా తికమక పెడుతున్నాయి. జనతాపార్టీ అవిర్భావంతో భారత రాజకీయాలలో గుణాత్మకమైన మార్పు వచ్చిందని అపార్టీ నాయకులు పలికిబుచ్చుతున్న అభిప్రాయంలో ప్రజాస్వామ్యకాంగ్రెసు నాయకులకు ఇంక గట్టి విశ్వాసం ఏర్పడలేదని శ్రీ బహుగుణ ఇటీవల లక్నోలో మాట్లాడినప్పుడు స్పష్టమయింది. ఈ భిన్నాభిప్రాయాలు. పరస్పర వ్యతిరేక ప్రకటనలు సామాన్యులలో ఒకే ఒక అనుమానాన్ని రేకెత్తిస్తున్నాయి- ప్రధానమంత్రి ఎంపిక సమయంలో ఎదురయిన అశాంతాన్ని ప్రజాస్వామ్య కాంగ్రెసు ఇంకామరచిపోలేదు. ప్రజాస్వామ్యపరిరక్షణ నిమిత్తమే కాంగ్రెసు నుంచి బయటికొచ్చినట్లు నినదిస్తున్న ప్రజాస్వామ్య కాంగ్రెసు వాదులు ఇప్పటికీ ప్రధానమంత్రి పదవిని విస్మరించలేకపోవడం విచారకరమే.....

కారాగారం ఆహ్వానం

కారాగారాల సంస్కరణ మళ్లీ వార్తలలోనికి తర్కుల లోనికి వస్తున్నది.; కారాగారాలను కాలాను గుణ్యంగా సంస్కరించాలన్న వాదన పాతదే; కాని, గడిచిన ముప్పయి సంవత్సరాల కాలంలో ఈ విషయంలో గణనీయంగా సాధించ గలిగింది ఏమీలేదు. ముప్పయి సంవత్సరాల క్రిందటి స్వాతంత్ర్యం లభించినప్పుడు కేంద్రంలో మంత్రి పదవులు అలంకరించిన వారందరు దాదాపుగా చెరసాలలో రుచి చూచినవారే; అయినా ఆపంక్తివర్గం కారాగారాల పరిస్థితులను సంస్కరించలేక పోయింది. తరిగి ఇప్పుడు కేంద్రంలో మంత్రి పదవులుఅవిష్టించిన వారందరు దాదాపుగా కారాగారాల కష్టాలు అనుభవించినవారే. అందువల్ల ఈ మంత్రి వర్గమైనా కారాగారాల సంస్కరణ విషయంలో శ్రద్ధ వహించాలి. కనీసం ఈ సంస్కరణల విషయంలోనయినా కాంగ్రెసు ప్రతిపక్షం జనతా ప్రభుత్వంతో సహకరించాలి.- ఎందుకంటే, కారాగారం ద్వారాలు ఎప్పుడు ఎవరికోసం తెరచుకుంటాయో చెప్పడం, ఊహించడం సులభం కాదు.....

—శ్రీనివాస్

నేర పరిశోధనలో శిక్షణకు నగరంలో కేంద్ర సంస్థ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 28

నేరాల పరిశోధనకై పోలీసు శాఖలో ప్రత్యేకంగా నేరపరిశోధనలో సుశిక్షితులైన వారిని తయారుగాస్వీకరించుటకు చేయడలఅవసరమని; నిజమైన నేరస్థులే రుసిచెట్టి శిక్షలు గురి చేయడానికి లోపాయికలు అన్యాయంగా శిక్షలు పడుతుంతా చూడడానికీ నేరపరిశోధన శాఖ వారు శాస్త్రీయ పద్ధతుల్లో దర్యాప్తు జరపడం అవసరమని ఉస్మానియా విశ్వవిద్యాలయం పైనివాన్సెలర్ శ్రీ పి. జగన్మోహన్‌రెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

ప్రస్తుతం పోలీసుశాఖలో నేరపరిశోధన విభాగాలు ఉన్నప్పటికీ ఆ విభాగంలో పని చేయడానికి శాంతిభద్రతల శాఖ తదితర శాఖల నుండి పోలీసు సిబ్బందిని నియోగించడం వల్ల వారికి శాస్త్రీయ పద్ధతుల్లో నేరపరిశోధన చేయడానికి శిక్షణలభించక పోవడం లోపంగా ఉంటున్నదని శ్రీ జగన్మోహన్‌రెడ్డి అన్నారు.

ఈవ్యవస్థ పోలీసుశాఖలో సుశిక్షితులైన నేరపరిశోధకుల విభాగం ఉండడం అవసరమని అయన అన్నారు.

కేంద్రహోంమంత్రిత్వ శాఖకు చెందిన పోలీసు పరిశోధక, అభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో నగరంలో నెలకొల్పనున్న కేంద్ర నేర న్యాయ పరిశోధనసంస్థకు శ్రీ జగన్మోహన్‌రెడ్డి నిన్నఇక్కడ శంకుస్థాపన చేస్తూ పైవిధంగా చెప్పారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం తన సంస్థకై ఉప్పల్ సమీపంలో రామంతాపూర్‌లో 20 ఎకరాల స్థలాన్ని నామమాత్రపు ధరకు లభించజేసింది. ఈ స్థలంలో 110 లక్షల ఖర్చుతో కేంద్ర నేర న్యాయ పరిశోధన ప్రయోగశాల. కేంద్ర నేరపరిశోధన శిక్షణసంస్థ, అనుమానాస్పద పత్రాల పరిశీలనాధికారి కార్యాలయం ఇవి నాలుగు నిర్మిస్తారు.

పోలీసు పరిశోధన, అభివృద్ధి సంస్థ డైరెక్టర్ శ్రీ కె. కె. దత్త ఈ సభకు స్వాగతం చెప్పారు.

కేంద్ర నేర న్యాయపరిశోధన ప్రయోగశాల డైరెక్టర్ డాక్టర్ ఎన్. గర్గ సభకు పంపిన సందేశాన్ని చదివారు.

జట్టి మహారాష్ట్ర పర్యటన రద్దు

బొంబాయి, ఏప్రిల్ 28 (సమాచార్)

ఈనెల 30వ తేదీన తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి మహారాష్ట్ర సందర్శన కార్యక్రమం రద్దయింది.

ముఖ్యమంత్రి శ్రీ వసంతరావు పాటిల్ నేడీవిషయం తెలియజేసారు.

దినఫలం

శుక్రవారం, ఏప్రిల్ 29

మేషం:— మీ తెలివి తేటలు ఇతరులిని ముగ్ధుల్ని చేయగలుగుతాయి. కాని కార్యభారం పెరగడం వల్ల అలసటగా ఉంటుంది.

వృషభం:— మాటలలోగాని చేతలలోగాని ఏపాత్రము రొందరపాటు పనికి రాదు. మిత్రులే మిమ్మల్ని అపార్థం చేసుకొనవచ్చు.

మిథునం:— కుటుంబ వాతావరణం సుఖదాయకంగా ఉంటుంది. బంధు మిత్రులను కలుస్తారు. డబ్బుకొరత ఉండదు.

కర్కాటకం:— పెద్ద ఎత్తున పనులు తలపెట్టుకొని శ్రమ పెంచుకొనడం వల్ల ఆరోగ్యం దెబ్బతినే సూచనలున్నాయి. డబ్బు విషయంలో పొదుపు అవసరం.

సింహం:— ముఖ్యావసరాలకు చాలినంత డబ్బు చేతికి అందుతుంది కుటుంబంలోని వ్యక్తులకై నిలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కన్య:— మిమ్మల్ని ఎవరు ఏరీతిగా విమర్శించిన బాధపడకుండా చిరునవ్వుతో స్వీకరించడమే ఉచితం. ఆర్థికపరిస్థితి సామాన్యం.

తుల:— బంధుమిత్రులనుండి శుభవార్తలు అందుతాయి. సాహిత్య కళారంగాలలో రాణింపు లభిస్తుంది.

వృశ్చికం:— పనులన్నీ జయవంతంగానే కొనసాగుతాయి. ఆదాయం పెరగడంవల్ల నిలువలుకూడా పెరుగుతాయి.

ధనుస్సు:— అన్నివ్యవహారాల్లోనూ జాగ్రత్త అవసరం. కలవిపస్తాయనుకున్నవి చేయిజారిపోయే ప్రమాదంఉంది.

మకరం:— సాధ్యమైనంతవరకు అవసరమైన పనులను వాయిదావేసి ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకొనడం మంచిది. ఆర్థికపరిస్థితి సామాన్యం.

కుంభం:— కష్టించి పనిచేసే వైఖరికారులు మెప్పును పొందుతారు. డబ్బునకు కొరత ఉండదు.

మీనం:— ఉద్యోగాలలో అభివృద్ధి అవకాశాలు కానవస్తాయి. ఖర్చులు హెచ్చుగాఉన్నా ఆదాయం పెరగడంవల్ల ఇబ్బంది ఉండదు.

—ప్రొఫెసర్ మూర్తి.

చిత్రభూమి

రొరిరేయి గడిచింది షూటింగ్ పూర్తి

తొలిరేయి గడిచింది షూటింగ్ పూర్తి

'అనురాగాలు' చిత్రాన్ని అందించిన దర్శకుడు శ్రీ కె. ఎస్. రామిరెడ్డి తమ తదుపరి రామరాగ ఈ తరంవారికి అర్థమయ్యేటట్టు మంచి ఇతివృత్తంతో నిర్మిస్తున్న నవజన కంబైన్స్ వారి 'తొలిరేయి గడిచింది' చిత్రం షూటింగ్ పూర్తయింది. ఎడిటింగ్ పని పూర్తిచేయుటకు ఈనెల రెండవ వారం నుంచి ఏజయాగార్డెన్—రికార్డింగ్ థియేటర్‌లో రీరికార్డింగ్ జరుపు పనుంటుంది.

ప్రేక్షకులు మెచ్చేఅంశాలతో ఒకమైన జయచిత్ర. మురళీమోహన్ నాయికానాయకులుగా నటించిన ఈ చిత్రంలో సత్యనారాయణ, అల్లురామలింగయ్య, మోహన్‌బాబు రజనీకాంత్, చూడా, రమప్రభలతో బాటు సారథి, విజయలలిత' (అతిథిపాత్రలు) వున్నారు.

కథ: జగన్‌మోహన్‌రావు, మాటలు: గణేశ్‌పాత్రో, స్క్రీన్‌ప్లే: ఎం. డి. సుందర్, సంగీతం: సత్యం, ఛాయాగ్రహణం: కె. రామచంద్రబాబు, కూర్పు: కె. యస్. మణి, నిర్వహిస్తున్నారు.

శ్రీయం. గోపాలకృష్ణారెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం కె. యస్. రామిరెడ్డి దర్శకత్వంలో తుదిమెరుగులు దిద్దుకుని అంగరంగ వైభవంగా పిక్చర్స్‌ద్వారా త్వరలో విడుదలవుతుంది.

నారాయణశర్మ

25 దేశాలలో జర్నలిస్టుల అక్రమ నిర్బంధం

లండన్ ఏప్రిల్ 28 (రాయిటర్)

ప్రపంచ వ్యాప్తంగా 25 దేశాలలో 104 మంది జర్నలిస్టులు రాజకీయ కారణాలపై జైలు పాలు కావడమో, నిర్బంధానికి గురి కావడమో లేక గల్లంతుకావడమో జరిగినట్లు అంతర్జాతీయ క్షమాభిక్ష సంస్థ నేడు పేర్కొన్నది. ఆ జర్నలిస్టుల పేర్లను కూడా వారు ప్రకటించారు.

అయితే తమ దృష్టికి వచ్చిన వారి పేర్లను మాత్రమే ప్రకటించారు. ఇంకా అనేకులు ఇట్టి నిర్బంధాలకు గురిఅవుతుండవచ్చునని క్షమాభిక్ష సంస్థ సూచించింది.

'చుక్కలింటవాసమూ చుక్కలేసావాసమూ'

ఆర్యా,

ధరలు తగ్గిస్తామని ప్రభుత్వం బోలేడు ప్రకటనలు చేస్తోంది. కాని అన్ని వస్తువుల ధరలూ కూడా "చుక్కలింట వాసమూ చుక్కలే సావాసమూ" అన్నట్లుగా ఉన్నాయి. దినదిన ప్రవర్ధమానంగా ఉన్నాయే కాని తగ్గేదల లేశమంత కూడా కనపడిందులేదు. ఈ మధ్య రేషన్ కార్డుపై ఇచ్చే బియ్యం ధర కూడా హెచ్చించారు. అధిక ధరలు. నిరుద్యోగం సామాన్యలను విపరీతంగా బాధిస్తున్నాయి. ధరలను తగ్గిస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేస్తోంది. లోగడ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలలో, ధరలు తగ్గాయనే అసత్య ప్రచారాలకో కాలం గడిపింది. కనీసం జనతా ప్రభుత్వమైన తన వాగ్దానాలను కార్యరూపంలో పెట్టి అధిక ధరల దారి నుండి సామాన్యుడిని రక్షిస్తుందని ఆశిస్తున్నాను.

జి. వెంకటస్వామి ముదిరాజ్

పంజాగుట్ట,

హైదరాబాద్.

* * *

శాసన సభల ఎన్నికలు

ఆర్యా,

మన ప్రజాస్వామ్యంలో ప్రధానంగా, ప్రత్యక్ష ఎన్నికలు మూడు కనబడుచున్నవి. (1) లోక్‌సభ ఎన్నికలు (2) శాసన సభ ఎన్నికలు (3) పంచాయితీ ఎన్నికలు, మునిసిపాలిటీ, కార్పొరేషను ఎన్నికలు, పరోక్ష ఎన్నికలు నాలుగు కనబడుచున్నవి. (1) రాజ్యసభ ఎన్నికలు. (2) శాసన మండలి ఎన్నికలు (3) జిల్లా పరిషత్ ఎన్నికలు. సమితుల ఎన్నికలు (4) రాష్ట్రపతి ఎన్నిక.

ఒక ఎన్నిక వల్ల మరో ఎన్నికకు ప్రమాదం రాగల అవకాశాలు ఏర్పడి, ప్రజాస్వామ్యాన్ని, ప్రజాస్వామ్యమే నాశనం చేయగల పరిస్థితులు ఏర్పడుతున్నవి. ఉదాహరణగా ఇటీవలి ఎన్నికల ఫలితంగా లోక్‌సభలో జనతాపార్టీ ప్రభుత్వం ఏర్పడినది. రాజ్యాంగంలోని 62 (2) అధికరణం ప్రకారం, 11-3-1977 లోగా రాష్ట్రపతి ఎన్నిక జరుపవలసి ఉన్నది. 1972 ఏప్రిల్‌లో ఐదు సంవత్సరముల గడువు ప్రకారం ఎన్నికయిన కాంగ్రెసు శాసన సభ్యులు, మరో సంవత్సరం వరకు గద్దె దిగేదిలేదని చెప్పుచున్నారు. ఈ గడువు తీరిన శాసన సభ్యుల బలంపై. ఆగస్టులో కాంగ్రెస్ అభ్యర్థిమాత్రమే రాష్ట్రపతి అయే అవకాశం ఉన్నది. 42వ సవరణ రద్దయితే రాజ్యాంగంలోని 74 (1) అధికరణ ప్రకారం గల సంపూర్ణాధికారాలు రాష్ట్రపతికి రాగలవు. అట్టిపరిస్థితుల్లో ఈ కాంగ్రెసు రాష్ట్రపతి లోక్‌సభలోని జనతా ప్రభుత్వాన్ని ముప్పుతిప్పలు పెట్టడమేకాక, లోక్‌సభనే రద్దుచేయవచ్చును. ఈ విధంగా ప్రజాస్వామ్యాన్ని, ప్రజాస్వామ్యమే నాశనం చేసే దురదృష్టగతి పట్టవచ్చు ఇట్టి దురదృష్ట గతి కలుగనీ, రాజ్యాంగంలోని 163 (1) అధికరణ ప్రకారంగాని, 42వ సవరణలోని 59వ సెక్షన్ ప్రకారంగాని, లేదా రాజ్యాంగంలోని 356వ అధికరణ ప్రకారంగాని, ఈ గడువులేని శాసనసభలను రద్దుచేయించి, జాసీలోగా రాష్ట్రశాసనసభలకు ఎన్నికలు జరిపి, రాష్ట్రపతి పదవికి కూడా జనతాపార్టీవారే ఎన్నికయేట్లు చేసి, ఈ బహుళ ఎన్నికల ప్రజాస్వామ్యంవల్ల దేశానికి ఎట్టి కీడువాటిల్లకుండా ప్రజలను కాపాడవలసిందిగా జనతా ప్రభుత్వం వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఒకపౌరుడు

ల

బ్యాంకింగ్ కమిషన్ రద్దు నిర్ణయంపై మొరార్జీ విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (సమాచార్)

బ్యాంకింగ్ కమిషన్‌ను రద్దు చేయడాన్ని జనతాపార్టీ ప్రభుత్వ నిర్ణయంలో పెద్దదోషం, బ్యాంకులను జాతీయం చేయడానికి ముందు నాటిపరిస్థితిని పునఃస్థాపించడమే అనుకే, అది తిరోగమన చర్యవుగాలదని, జాతీయ యువపారిశ్రామికుల సంఘం నూతన అధ్యక్షుడు శ్రీ కమల్ మొరార్జీ అన్నారు.

జాతీయంచేసిన బ్యాంకుల పనితీరును కొత్తపుంతలు తొక్కించవలసిన అవసరంఉందని ముఖ్యంగా పరిశ్రమలు స్థాపించవలసిన యువపారిశ్రామికులకు ఋణాలు ఇవ్వడం విషయంలో ఇట్టి చూడ్పు అవసరమని ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఆయన అన్నారు.

బ్యాంకులను జాతీయంచేసిన మొదటి మూడు సంవత్సరాలవరకు ఇట్లా యువ పారిశ్రామికులను ప్రోత్సహించారని. రాని తర్వాత తిరిగి పాతపద్ధతిని అనుసరిస్తూ, హామీలు చూపిన వారికే ఋణాలు ఇవ్వడం ప్రారంభించారని శ్రీ మొరార్జీ విమర్శించారు.

ధరల పెరుగుదలపై బోర్డ్ యువకుల ఆందోళన

బోర్, ఏప్రిల్ 28 (స్వ.ని)

ఈ మధ్య విపరీతంగా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరల పట్ల బోర్ యువ సి.పి.డి ఆందోళన చెలరేపింది.

ధరలను అదుపులో పెట్టడానికి కేంద్రప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బోర్ యువసి.పి.డి నాయకుడు శ్రీ ఎస్. బాపూరావు విజ్ఞప్తి చేసారు.

వ్యాపార వర్గాల ప్రజల అభిమానాన్ని గ్రహించి మెదలుకోవాలని యువసి.పి.డి కన్వీనర్ శ్రీ గంగాధరరావు దేశ్‌పాండే కోరారు.

ధరలు వ్యాపార వర్గాలు తగ్గించక పోయినట్లయితే ప్రత్యేక చర్యలకు పూనుకొంటామని యువనాయకుడు శ్రీ మురార్ జాన్. రాజు దేశ్‌పాండే హెచ్చరించారు.

షాద్‌నగర్‌లో సైకిల్ పోస్టాఫీసు ఏర్పాటు

షాద్‌నగర్, ఏప్రిల్ 28

షాద్‌నగర్‌లో ఇటీవల సైకిల్ పోస్టాఫీసు మనివినిసర్ మేజస్ట్రేట్ శ్రీ ఎ. వి. వెంకట్రావు ప్రారంభోత్సవం చేశారు. జిల్లాపోస్టాఫీసుల సూపరింటెండెంట్ శ్రీ ఎస్. ఎస్. దారి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. తహసిల్దార్ శ్రీ డి. కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా వచ్చారు.

సరస్వతి శిశుమందిర్ వార్షికోత్సవము

బోధ్, ఏప్రిల్ 28

బోధ్ సరస్వతి శిశు మందిర్ వార్షికోత్సవము ఇటీవల బ్రాంచి హైస్కూల్ ప్రధాన మందిరంలో బోధ్ సర్పంచ్ శ్రీ అందారావు దేశ్‌పాండే అధ్యక్షతన జరిగింది.

సభలో ఆదిలాబాద్ శిశు మందిర్ ప్రధాన ఆచార్యుడు శ్రీ గటిక సుదర్శన్ మాట్లాడుతూ శిశు మందిరాలు మన సంస్కృతికి ప్రతిబింబాలైన విద్యార్థులను తయారు చేస్తాయని వివరించారు. ఆర్. ఎస్. ఎస్ పై నిషేధాన్ని మన్నించి ప్రభుత్వం విరించడం దురదృష్టకరమని అన్నారు.

ఇంటర్మీడియెట్‌లో చేరేవారికి ప్రత్యేక ఇంగ్లీషు తరగతులు

హైదరాబాద్, ఏప్రిల్ 28

మల్లేపల్లిలోని అన్వరుల్ ఉలూమ్ పాయంకళాశాలవారు మొదటి సంవత్సరం డిగ్రీ తరగతులలో, ఇంటర్మీడియెట్‌లో చేరే విద్యార్థులకు వచ్చే నెల రెండవ తేదీ నుండి ఐదు వారాల ప్రత్యేక ఇంగ్లీషు తరగతులు నిర్వహిస్తారు.

వ్యవసాయమార్కెట్ కమిటీ సిబ్బంది సంఘ ఎన్నికలు

జనగామ, ఏప్రిల్ 28

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది సంఘం ఎన్నికలు ఇటీవలఇక్కడ జరిగాయి 1977-1978 సంవత్సరాలకు అధ్యక్షుడిగా శ్రీ ఎ. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా శ్రీ ఎల్. వెంకటయ్య కార్యదర్శిగా శ్రీ జె. అయిలయ్య జాయింట్ కార్యదర్శిగా శ్రీ ఆర్. మధుసూదన్ కోశాధికారిగా శ్రీ టి. లక్ష్మీనారాయణ ఎన్నికైనారు.

పంచాయతీరాజ్ ఉద్యోగి కుటుంబానికి సహాయం

నల్లగొండ, ఏప్రిల్ 28

ఇటీవల మృతిచెందిన చీఫ్ మదార్ అహమద్ కుటుంబానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ సిబ్బంది సంఘం జిల్లా శాఖ ఏర్పాటుచేసిన సంక్షేమ నిధినుండి వెయ్యిరూపాయలు ఇచ్చారని సంఘ అధ్యక్షుడు శ్రీ జి. మధుసూదనరావు ఇటీవల ఇక్కడ జరిగిన సమావేశంలో తెలియచేశారు.

జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ డి. భీమారావు మృతుని కుటుంబానికి ఈ మొత్తాన్ని అందచేస్తూ ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన సంఘ సభ్యులను అభినందించారు.

ఎంత కట్టినా తీరని బాకీలు

బోధన్, ఏప్రిల్ 28

నిజామాబాద్ తాలూకా నవీపేట, అర్గుల్ పట్నాలలో పేదలకు డబ్బు వడ్డీలకు ఇచ్చి, వారిపై వడ్డీ వ్యాపారస్థులు పీడకులుగా బెదిరింపులు చెలాయిస్తున్నట్లు తెలుస్తున్నది

వీరు వంద రూపాయలు అప్పు ఇస్తే, మిమ్మట్టి రూపాయలు వడ్డీ క్రింద మిందే తీసుకొని 70 మాత్రం ఇస్తారు. వంద రూపాయలు ఇచ్చినట్లు వ్రాయించుకొని వాటికి పట్టీ వెయ్యి రూపాయలు వడ్డీ కడతారు. ఇట్లా వారు ఇచ్చిన వందకు 5 వందలు తిరిగి చెల్లించినా అసలు మాత్రం తీరదు. పైగావారు ఈ బీదవారిపైచేసే దౌర్జన్యాలు దుర్భరం. జిల్లా కలెక్టర్ ఈ గ్రామాల ప్రజలను వడ్డీ వ్యాపారం నుండి విముక్తుల్ని చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పాత సిమెంటు సంచుల వాడకం వల్ల కలిగే నష్టం

హైదరాబాద్, ఏప్రిల్ 28 (సమాచార్)

సిమెంటును ప్యాక్ చేయడానికి 40 శాతం పాతసంచుల్ని వాడాలని సిమెంటు ఉత్పత్తిదారుల్ని సిమెంట్ కంట్రోలర్ నిర్బంధపరిచడం పిచ్చిపనికరమని తూకాలు కొలతల చట్టం పునఃపరిశీలన కమిటీ చైర్మన్ శ్రీ ఎస్. కె. మైత్రా ఇక్కడ వ్యాఖ్యానించారు.

పాతసంచుల్ని వాడటంవల్ల 50కిలోల సిమెంటులో దాదాపు 1½కిలోలు నష్టమవుతున్నదని నిరసనతూకంలో 2 శాతానికన్నా ఎక్కువ నష్టం అనుమతించడానికి వీలు లేదని ఆయన అన్నారు. కొత్త సంచీకి బదులు పాతసంచీని వాడటంవల్ల బస్తా బరువులో 50గ్రాములు తగ్గిన సిమెంటు రాలి భూమిపాలయ్యే రోజులొచ్చాయని కలిగే నష్టం అరికట్టమని శ్రీ మైత్రా తెలిపారు.

ఇంతకు క్రితం సిమెంటు ఉత్పత్తి దారులకు 40 శాతం మేరకు పాతసంచులు వాడటానికి అనుమతి ఉండేదని ఆయన అన్నారు.

నిరుద్యోగ సమస్య పరిష్కారానికై నిరాహారదీక్షలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 28

నిరుద్యోగ సమస్యను సత్వరం పరిష్కరించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ త్వరలో సుల్తాన్ బజార్ క్లాక్‌టవర్ వద్ద రిలే నిరాహార దీక్షలు జరపాలని నిర్ణయించారని ప్రజా స్వామ్యవాదుల సంఘం కన్వీనర్ శ్రీ బి. ఆర్. వల్లభ్ పేర్కొన్న ఇక్కడ ఒక ప్రకటన చేసారు.

దక్షిణాఫ్రికా వెళ్లే తెలుగు కళాకారులకు సన్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 28

దక్షిణాఫ్రికాకు మారిషస్‌కు నెలరోజుల సాంస్కృతిక పర్యటనపై వెళ్లనున్న కళాకారుల బృందం సభ్యులు 'నాట్యభారతి' కుమారి ఉమాభారతి. ధ్వన్యనుకరణ నిపుణుడు విధాన పరిషత్తు సభ్యుడు శ్రీ ఎస్. రేణుమాధవ్, మేజర్ ఎ. సత్యనారాయణ, శ్రీ వేదాంత జగన్నాథ శర్మకు రవీంద్రభారతిలోని మినీథియేటర్‌లో కౌండిన్య సాంస్కృతిక సంఘం జంట నగరాలలోని పలు సాంస్కృతిక సంస్థలు సన్మానించాయి.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. సి. రెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. కళాకారులకు నాట్యాచార్యులు శ్రీ వేదాంతం జగన్నాథశర్మకు పద్మ సాంఘిక సాంస్కృతిక సంస్థలు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.

శ్రీ ఎం. మదన్‌మోహన్ అభ్యాగతులకు స్వాగతం చెప్పారు. సభాధ్యక్షులు, ప్రధాన అతిథి, ఇతర వక్తలు శ్రీయుతులు జి. ఎస్. వరదాచారి, డాక్టర్ ఎ. రామచంద్రన్, కె. కాశేశ్వరరావు, బి. కివన్, కె. రాజలింగం, ఆర్ వి. రామమూర్తి ఈ సాంస్కృతిక బృందం పర్యటన విజయవంతం కావాలని కాంక్షించారు. మేజర్ ఎ. సత్యనారాయణ, విధానపరిషత్ సభ్యులు శ్రీ రేణుమాధవ్ కళాకారుల బృందం ఏకైక ఉచిత రీతిలో సమాధానమిచ్చారు.

ఓమ్ ఇంటర్ నేషనల్ సాంస్కృతిక కేంద్రం సంయుక్త కార్యదర్శి శ్రీ బి. నాగభూషణం కృతజ్ఞతలు తెలిపారు.

సమావేశంలో ఓమ్ అంతర్జాతీయ సాంస్కృతిక సంస్థ భారతీయ నృత్యరీతులు (కూచిపూడి) పై తీసిన డాక్యుమెంటరీ చిత్రాన్ని ప్రదర్శించారు.

'ఘెరావ్' పద్ధతి అనుసరించరాదని కేంద్ర కార్మికమంత్రి వర్మ సలహా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (సమాచార్)

ఘెరావ్‌లను దిగరాదని కార్మిక సంఘాలను, కార్మికులను కేంద్ర కార్మికమంత్రి శ్రీ రవీంద్రవర్మ కోరారు.

కార్మికుల వివాదాలను పరిష్కరించడానికి వారి న్యాయమైన కోర్కెలను పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదనీ, తమ కోర్కెలు సహేతుకమైనవనుకుంటే పర్యవసానం దిగే పరిస్థితుల్ని సృష్టించడం కార్మిక ప్రయోజనాలకు వ్యతిరేకమని శ్రీ రవీంద్రవర్మ అన్నారు.

దేశంలోని పారిశ్రామిక పరిస్థితి గురించి ప్రస్తావిస్తూ ఘెరావ్‌లు స్వచ్ఛమైన అహింసాచర్యక్రిందికి వస్తాయని గాంధేయ భావాలు కలిగిన తాము అనుకోవడంలేదని ఆయన అన్నారు. ఘెరావ్‌ను పర్యవసానం దారితీయవని కొందరు భావించవచ్చు, ఘెరావ్ చేసిన వారిపై కార్మికులు చేయి చేసుకోకపోవచ్చు, కాని ఆ వ్యక్తి నరాల ఉద్రేకం ఆందోళన, గుండెపోటు వంటివి సంక్రమించి వారి ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం వదుతుందని కార్మికమంత్రి వివరించారు.

అహింసాయుతమైన చర్యవల్ల యాజమాన్యం తమ అభిప్రాయాన్ని పునఃపరిశీలించలేగలుగారని లేక కార్మికుల తమ అహింసాయుత చర్య సహాయ నిరాకరణ అన్యాయం లేక కోపాలని నిరోధించ గలుగారని. ఘెరావ్‌లు ఇతరులను రెచ్చగొట్టి హింసాచర్యలకు దారితీస్తాయని ఆయన అన్నారు.

కాంగ్రెస్ వాదులు చేరడంతో జనతా పార్టీలో అసంతృప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

మంచిర్యాల, ఏప్రిల్ 28

ఇటీవలి దాకా కాంగ్రెస్‌పార్టీలో వుండి అనేక అక్రమ అన్యాయాలతో సంబంధాలు కలిగి ఉండి అత్యల్పకాలంలో అధికారవంతులై, ప్రజాసేవకు దూరంగా ఉన్న వ్యక్తులను కాంగ్రెస్‌నుండి రాజీనామా చేయించి జనతాపార్టీలో చేర్చడానికి శ్రీ సి. మాధవరెడ్డి తీసుకొంటున్న చర్యలను మంచిర్యాల జనతాపార్టీ కార్యకర్తలు తీవ్రంగా నిరసించారు.

పవిత్ర ఆశయాలతో పటిష్ఠంగా రూపొందవలసిన జనతాపార్టీలో ప్రారంభోత్సవంలోనే కలుషిత వాతావరణం నిర్మాణటానికి శ్రీ మాధవరెడ్డి దోహదం చేయడం విచారకరమని వారు అన్నారు.

సోషలిస్టు-ప్రజా సోషలిస్టు- కాంగ్రెస్-ప్రజా స్వామ్య కాంగ్రెస్ చివరకు జనతాపార్టీ- ఇన్ని పార్టీలు మారిన శ్రీ సి. మాధవరెడ్డి ప్రజాభిమానం చూరగొనడం "భ్రాంతి" మాత్రమేనని వారు సందేహం వ్యక్తపరిచారు.

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తిరిగి పునరాగమనం సాధించాలని- కాంగ్రెస్‌లోని వివిధ వర్గాలు సమిష్టిగా- విభేదాలు మరచి కృషి జరిపాలని, ఇటీవల కాంగ్రెస్ నాయకులు మంచిర్యాల సమావేశంలో నిర్ణయం తైకొన్న సమయంలో జనతాపార్టీ కార్యకర్తలలో మనలం ప్రారంభం కావడం తిరిగి కాంగ్రెస్‌కు 'బలం' చేకూరడానికి దోహదం చేయగలదని ఇచ్చట రాజకీయ వర్గాలు భావిస్తున్నారు.

షాద్‌నగర్ సమితిలో హరిజనులకు 3 లక్షలు రుణాలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 28

షాద్‌నగర్ పంచాయతీ సమితిలో 202 మంది షెడ్యూలుకులాలవారికి మూడు లక్షల 20 వేల రూపాయల మేర, ఆర్థిక సహాయాన్ని అందజేశారని, హరిజన సంక్షేమం, హార్టికల్చరింగ్‌శాఖ మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ ఇటీవల ఇక్కడి తెలియజేశారు. వివిధ బ్యాంకులలో పరిష్కారం కాకుండా నిలిచివున్న 403 మంది బలహీనవర్గాల దరఖాస్తులు మంజూరు చేయించి వారికి 9 లక్షల 30 వేల రూపాయల మేర ఆర్థిక సహాయం అందేలా జిల్లా అధికారులు ప్రయత్నించాలని శ్రీ మహేంద్రనాథ్ కోరారు.

షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల వారికి, స్టెనోగ్రాఫర్లుగా, మోటారు డ్రైవర్లుగా శిక్షణ కార్యక్రమాన్ని ఎప్పుడూ నిర్వహించినప్పటికీ విస్తృత ప్రచారం చేయాలని మంత్రి అన్నారు.

ఇళ్ల స్థలాలకు కేవలం పట్టాలివ్వడమే గాకుండా అవి కూడా వారికి అప్పగించేలా చూడాలని శ్రీ మహేంద్రనాథ్ కోరారు. ఈ సమావేశంలో పార్లమెంటు సభ్యులు శ్రీ భీష్మదేవ్, శాసన సభ్యుడు శ్రీ ఎం. వి. జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

30 న ఖరీఫ్ మహాసభ

హైదరాబాద్ ఏప్రిల్ 27

జూబ్లీ హాలులో ఈ నెల 30న జరిగే 1977 ఖరీఫ్ సమావేశానికి ముఖ్య మంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం చేస్తారు. వ్యవసాయ మంత్రి శ్రీ జె. చొక్కారావు అధ్యక్షత వహిస్తారు. డాక్టర్ ఎం. ఎస్. స్వామినాథన్ ముఖ్యఅతిథిగా విచ్చేస్తారు.

వాణిజ్య భూమి

హైదరాబాద్, ఏప్రిల్ 28

రాష్ట్రంలోని బోకు మార్కెట్లలో వివిధ దినుసుల ధరలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. హైదరాబాద్ ధరలు నేటివిలాగా జిల్లా మార్కెట్లకు సంబంధించి 27 వ తేదీ వరకు కవ్వడం జరిగింది.

వడ్లు

వరంగల్ కిచిడీలు పెద్దవి 108
మసూరి 103
హంసలు 91 గొట్టాలు 79 అక్కుల్లు 98
విశాఖపట్నం: ముచ్చులు 105
అక్కుల్లు 94-10 జనంగి 90-25

బియ్యం

హైదరాబాద్:
1వరకం కిచిడీలు 235
2వ రకం కిచిడీలు 225
1వ రకం మసూరి 206
2వ రకం మసూరి 200
అక్కుల్లు 169

జొన్నలు

హైదరాబాద్ తెల్లవి 134
పచ్చవి 112
వరంగల్ తెల్లవి 90 పచ్చవి 91
విశాఖపట్నం తెల్లవి 121

మొక్కజొన్నలు

హైదరాబాద్ స్థానికం 104
వరంగల్ 100
విశాఖపట్నం 102-50

రాగులు

హైదరాబాద్ 104

సజ్జలు

హైదరాబాద్ 88

గోధుమలు

హైదరాబాద్ పర్‌బతి 160

పప్పులు

కందులు

హైదరాబాద్ 215
వరంగల్ 250
కరీంనగర్ 190

మినుములు

హైదరాబాద్ 235

పెసలు

హైదరాబాద్ 168
వరంగల్ 188

సెనగలు

హైదరాబాద్ 150
వరంగల్ 144

ఉలవలు

హైదరాబాద్ 132
వరంగల్ 130

పేరుసెనగ కాయలు

హైదరాబాద్ కొత్తవి 300
వరంగల్ 300

ఆముదాలు

హైదరాబాద్ 270
వరంగల్ 247
కరీంనగర్ 250-25

నువ్వులు

హైదరాబాద్ 585

మిరపకాయలు

హైదరాబాద్ సన్నవి 740
వరంగల్ సన్నవి 550 దొడ్డవి 500
